కార్మికుల వేతన వెతలు..

- పారిశుధ్య సిబ్బందికి మూడు నెలలుగా అందని వేతనాలు
- భిక్షాటన చేస్తూ నిరసన

రాజంపేట: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, కారోబార్, ఇతర సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. దీంతో కుటుంబ జీవనం ఇబ్బందికరంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలీ చాలని వేతనాలతో నెలంతా పనిచేస్తున్నా ప్రభుత్వం సకాలంలో జీతాలు ఇవ్వకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 526 గ్రామ పంచాయతీల్లో 800 మందికి పైగా పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం ఒక్కో కార్మికుడికి రూ.8,500 ప్రకారం వేతనం అందిస్తోంది. జనాభాను బట్టి చిన్న గ్రామ పంచాయతీ అయితే ఇద్దరు, పెద్ద గ్రామ పంచాయతీల్లో నలుగురు చొప్పున కార్మికులు పనిచేస్తున్నారు. రోజూ గ్రామం అంతా ఇంటింట తిరిగి చెత్తను సేకరించడంతో పాటు మురికి కాలువలు శుభ్రం చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా పాఠశాలలు శుభ్రం చేయడం, డంపింగ్ యార్డుల్లో తడిచెత్త పొడి చెత్త వేరు చేసి వర్మి కంపోస్టు ఎరువు తయారు చేస్తున్నారు. ప్రభుత్వం వారికి ఇన్ని పనులు అప్పగించినా జీతాలు మాత్రం సకాలంలో చెల్లించడం లేదు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఎస్ఎఫ్‌సీ ఫండ్ అకౌంట్లను ప్రభుత్వం ఫ్రీజ్ చేసింది. 15 ఫైనాన్స్ నిధులు పంచాయతీలకు రాకపోవడంతో కార్మికులకు వేతనాలు అందడం లేదు. నిధుల కొరత కారణంగానే కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని పంచాయతీ అధికారులు చెబుతున్నారు.


భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులు (ఫైల్)

ఇల్లు గడవటం కష్టంగా ఉంది


మూడు నెలలుగా జీతాల్లేవు. ఇళ్ల గడవటం కష్టంగా ఉంది. జీతం ఇవ్వాలని సర్పంచ్‌ను అడిగితే ప్రభుత్వ నుండి డబ్బులు రాలేదని చెబుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడే మాకు జీతాలు ఇవ్వకపోతే ఎలా బతికేది. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు ఇవ్వాలి. – లింగం, పారిశుధ్య కార్మికుడు, రాజంపేట

పుస్తక పఠనాసక్తి పెంపొందించుకోవాలి


పుస్తకాలను పరిశీలిస్తున్న గంప గోవర్ధన్

బీబీపేట: ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సూచించారు. బీబీపేటలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం గంప గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసి, ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే ప్రభుత్వ ధ్యేయంగా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రంథాలయంలో అన్ని రకాలు ఉద్యోగాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, పారిశ్రామిక వేత్త సుభాష్‌రెడ్డి, ఎంపీపీ బాలమణి, సర్పంచ్ తేలు లక్ష్మి, ఎంపీటీసీలు పల్లవి, నీరజ, ఉపసర్పంచ్ సాయినాథ్ పాల్గొన్నారు.

పాడి పశువులతో ఆర్థికంగా అభివృద్ధి


ఇసన్నపల్లిలో పశువులకు చికిత్స చేస్తున్న సిబ్బంది

భిక్కనూరు: రైతులు పాడి పశువులను పోషిస్తే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీహెచ్ భగవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఇసన్నపల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశుసంవర్ధకశాఖ సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిమాండ్‌కు అనుగుణంగా పాల ఉత్పత్తి లేదన్నారు. ప్రతి రైతు తప్పని సరిగా పాడి పశువులను పోషించుకోవాని సూచించారు. పశువులు రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.పశువైద్యాధికారి దేవేందర్ ఆధ్వర్యంలో పశువులకు చికత్స అందించారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును తాగించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎంపీపీ గాలిరెడ్డి, వైస్ ఎంపీపీ యాదగిరి, సర్పంచ్ రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు డాక్టర్ సత్యనారాయణ, పశువైద్య సిబ్బంది ఆహల్య, సురేశ్, మహేష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి థామస్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు పోటీ పడాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కిష్టయ్య


భిక్కనూరులో మహిళా ఉద్యోగులకు సన్మానం..

కామారెడ్డి అర్బన్: మారుతున్న సమాజంలో అన్ని రంగాల్లో మహిళలే ముందుంటున్నారని కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కె. కిష్టయ్య పేర్కొన్నారు. సోమవారం కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పీవీ నర్సింహం మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందుకెళ్లాలని సూచించారు. మహిళల సామాజిక, న్యాయపరమైన అంశాలకు సంబంధించి న్యాయవాది షాబానా వివరించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సమావేశంలో కళాశాల మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త ఫర్హీన్‌ఫాతిమా, వైస్ ప్రిన్సిపల్ చంద్రకాంత్, అధ్యాపకులు జ్యోత్స్న, రాణి, శారదా, జే.శ్రీలత, స్వామి, స్వామి, శ్రీవేణి, అఫ్రీన్ ఫాతిమా, అయేషా, గౌతమి, వసంత, లత తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులను అధికారులు సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనంత్‌రావు, ఎంపీవో ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: మండల కేంద్రంలోని శివరాంమందిర్ ఆలయ ప్రాంగణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఎంపీపీ కానుగంటి శారద, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సర్పంచ్ నల్లపు అంజలి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, రజిత, హైమావతి, శోభారాణి ముగ్గులను పరిశీలించారు.

రామారెడ్డి: మహిళ ప్రజాప్రతినిధులు, అధికారులను రెడ్డిపేట గ్రామంలో సర్పంచ్ సునందన ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో సవిత, ఉపసర్పంచ్ బాలయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన


తాడ్వాయి మండలం కృష్ణాజీవాడిలో కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజ్‌వీర్

తాడ్వాయి: మండలంలోని కృష్ణాజీవాడిలోజరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో రాజ్‌వీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. వారానికి ఒక సారి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కూలీలు కోరారు.

నాగిరెడ్డిపేట: మండలంలోని పోచారంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో రఘు పరిశీలించారు. పని జరిగే ప్రాంతంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఏఫఏ స్వప్న ఉన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

నాగిరెడ్డిపేట: మండలంలోని బోల్లారం సోమవారం ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, సర్పంచ్ వీణ సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. పనులు నాణ్యతతో పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు లావణ్య, ఉపసర్పంచ్ ధర్మవీర్, నాయకులు ధనుంజయ్, సాయిలు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని దావల్ మల్కపల్లిలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. దావల్‌మల్కపల్లి గ్రామం నుంచి సబ్దల్‌పూర్ వరకు రోడ్డు కోసం రూ. 20 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉషాగౌడ్, సర్పంచ్ రవీందర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జలందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలంలోని లింగాయిపల్లి గ్రామంలో సర్పంచ్ అపర్ణ, వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్‌కుమార్ సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు మహేందర్, అంజల్‌రెడ్డి, స్వామి, రమేష్ పాల్గొన్నారు.

ఎస్టిమేషన్ ఇవ్వాలని ఎన్నిసార్లు అడగాలి?

- సకాలంలో ఎందుకు స్పందించరు
- మండల సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులపై ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆగ్రహం


బీబీపేట మండల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

బీబీపేట: మానేరు నుంచి బీబీపేట పెద్ద చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఎస్టిమేషన్ ఇవ్వాలని పలుసార్లు కోరినా ఎందుకు స్పందించడం లేదని ఇరిగేషన్ శాఖ అధికారులపై ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 99.40 కోట్లతో ఎస్టిమేషన్ వేశామని అధికారులు సమాధానం ఇచ్చారు. వివరాలు ఇవ్వకుండా మీ దగ్గరే ఉంటే ఎలా అంటూ మండిపడ్డారు. సోమవారం స్థానిక రైతు వేదికలో ఎంపీపీ బాలమణి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి స్థానిక ప్రజా ప్రతినిధులను ఎప్పటికప్పుడు కలవాలని అధికారులకు సూచించారు. శ్మశాన వాటికలో విద్యుత్ సరఫరా జరగడం లేదని, జనగామ, యాడారం గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లకు విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామ సర్పంచ్‌లు కోరారు. బీబీపేటల మహాత్మ జ్యోతీబా పూలే గురుకుల పాఠశాలలో గదుల కొరత ఉందని సభ్యులు పేర్కొనడంతో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదరు సంఘం అభివృద్ధికి సహకారం

కామారెడ్డి టౌన్: కామారెడ్డి పట్టణ సదరు సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తానని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని వీక్లీ మార్కెట్‌లో 13వ తేదీ నుంచి నిర్వహించనున్న ఊరడమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు రావాలని సంఘం సభ్యులు ఆహ్వానించారు. ఉత్సవాల కోసం గంప గోవర్ధన్ రూ. 50 వేలు అందజేశారు. సదరు సంఘం సభ్యు లు సమావేశాలు నిర్వహించుకునేందుకు భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి సంఘం ప్రతినిధులు లక్ష్మీనారాయణ, రామారెడ్డి సాయిలు, తోట శంకర్, లక్ష్మీనారాయణ, కుంబాల ప్రభాకర్ యాదవ్, అన్నారం వెంకట్ రెడ్డి, కంచర్ల నర్సగౌడ్, వెంకట్రాజం, కాళ్ళ గంగారాజ్, కుంబాల కృష్ణ యాదవ్, అన్నారం నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

దోమకొండ: గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వంతో పాటు దాతల సహకారం అభినందనీయమని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. మండలంలోని సీతారంపల్లి గ్రామంలో బీబీపేట మండలం జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ జాలిగాం నాంపల్లి, ఉపసర్పంచ్ మమత, ఎంపీటీసీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

■ బీరప్ప, కామరాతి ఉత్సవాల్లో గంప గోవర్ధన్



బీబీపేట: ప్రజలు ఎల్లప్పుడు సుఖశాంతులతో ఉండాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కుర్మ సంఘం అధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప, కామరాతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఉప్పర్‌పల్లి గ్రామంలో యాదవ సంఘం అధ్వర్యంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవానికి హాజరయ్యారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్, పారిశ్రామిక వేత్త సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ మల్లికార్జున స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ



బీబీపేట: మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో యాదవ సంఘం అధ్వర్యంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి తృతీయ వార్షికోత్సవానికి కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ హాజరై పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం బీబీపేటలో జరుగుతున్న బీరప్ప కామరాతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

■ సన్మార్గంలో నడవాలి

ఎల్లారెడ్డిరూరల్: భక్తులు సన్మార్గంలో నడవాలని తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామి సరస్వతి అన్నారు. ఎల్లారెడ్డిలో భక్తులకు ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యవర్గం ఎన్నిక..

■ కిసాన్ మున్నూరుకాపు సంఘం..



కామారెడ్డి రూరల్: దేవునిపల్లి గ్రామంలోని కిసాన్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా కానకుంట గోవర్ధన్, ఉపాధ్యక్షుడిగా పట్నం గోపాల్, ప్రధాన కార్యదర్శిగా పంతులు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా గుర్రం జెన్నయ్య, కోశాధికారిగా ఆముదాల భానుశంకర్ ఎన్నికయ్యారు. అదేవిధంగా అనుసంధానకర్తగా బెల్లం మహేష్, సలహాదారులుగా ఆకుల నారాయణ, బిట్ల క్రిష్ణా, జంగటి అంజయ్య, కడారి సదాశివుడు, సాయిరి స్వామి, త్రిమెన్ కమిటీ సభ్యులుగా కాసం రాజయ్య, నక్క రాజం, కనకుంట సురేందర్‌ను ఎన్నుకున్నారు.

■ కుమ్మరి శాలివాహన సంఘం..

దోమకొండ: మండలంలోని లింగుపల్లి గ్రామ రాచర్ల కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షుడిగా రాచర్ల రవీందర్, ఉపాధ్యక్షులుగా రాచర్ల స్వామి, కార్యదర్శిగా అంజనేయులు, కోశాధికారిగా వెంకట్, సభ్యులుగా తిరుపతి, బాబు ఎన్నికయ్యారు.

■ కమాన్ నిర్మాణ కమిటీ..

బాన్సువాడ టౌన్: పట్టణంలోని పాత బాన్సువాడ సంగమేశ్వర చౌరస్తాలో నూతనంగా నిర్మించనున్న కమాన్ కోసం స్థానికులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోహన్, ఉపాధ్యక్షులుగా మహేందర్, పుట్టి మహేందర్, కార్యదర్శిగా అనిల్, సహాయ కార్యదర్శిలుగా రితీష్, నవీన్‌రెడ్డి, సంపత్‌గౌడ్, అరవింద్, కోశాధికారిగా శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా శివ, అనిల్, సంపత్, సందీప్ ఎన్నికయ్యారు.

సంక్షిప్తం..

బోరుబావి తవ్వకం

నాగిరెడ్డిపేట: మండలకేంద్రం గోపాల్‌పేట జర్నలిస్టుల కాలనీలో జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ఎంపీపీ రాజ్‌దాస్ బోరుబావి తవ్వకం పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షాహెద్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు సంతోష్‌గౌడ్, బాబురావు, హన్మాండ్లుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షాకేంద్రం తనిఖీ

సదాశివనగర్: మండల కేంద్రంలోని మోడల్ జూనియర్ కళాశాలలో సోమవారం పర్యావరణ విద్య పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం కేంద్రాన్ని తనిఖీ చేసి భయం లేకుండా స్వేచ్ఛగా పరీక్ష రాయాలని విద్యార్థులకు సూచించారు. ఆయన వెంట ప్రిన్సిపల్ బానుమతి, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, రాజేందర్, లింగమయ్య, అరవింద్, దశరత్, నీరజ, అనితలు పాల్గొన్నారు.

ఆఫీసుల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి

లింగంపేట: ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం గురించి తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర జోనల్ ప్రధాన కార్యదర్శి లెగ్గల రాజు డిమాండు చేశారు. సోమవారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు. బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను పలుమార్లు కోరినా పట్టించుకోవడం లేదన్నారు.

జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

కామారెడ్డి టౌన్: మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లకు సంబంధించి అర్హుల జాబితాను సోమవారం మున్సిపాలిటీ, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లోని నోటీసు బోర్డుల్లో అందుబాటులో ఉంచినట్లు మున్సిపల్ కమిషనర్ దేవేందర్ తెలిపారు. జాబితాలపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8వ తేదీలోగా మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు.


బూర్గుల్‌లో హోలీ సంబరాల్లో చిన్నారులు


బాన్సువాడలో..


పిట్లంలో హోలీ సంబరాలు..


నిజాంసాగర్ మండలం గాలీపూర్‌లో..


బాన్సువాడ మండలం హన్మాజీపేట్‌లో..

ఘనంగా హోలీ వేడుకలు

సాక్షి, నెట్‌వర్క్: హోలీ వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పెద్దలు, యువకులు, చిన్నారులు అనే తారతమ్యం లేకుండా ఉత్సాహంగా పాల్గొని రంగులు చల్లుకున్నారు. పలుచోట్ల కామ దహనాలు చేశారు. అనంతరం కోలాటాలు, జాజరాటలు ఆడుతూ ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రసాదించిన మోదుగ పూల రంగులతో హోలీ వేడుకలు జరుపుకోవాలని మాచారెడ్డి మండలం కొత్తపల్లి పాఠశాల హెచ్ఎం ప్రశాంతి విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. పాత బాన్సువాడ చావిడి వద్ద, గొల్లగల్లీ, శాంతినగర్ కాలనీలో కోలాటం, ఉట్టి కొట్టు ఆడారు. పండుగ సందర్భంగా మటన్, చికెన్ విక్రయాలు బాగా పెరిగాయి.


కొత్తపల్లి పాఠశాలలో..

క్లుప్తంగా

రాజన్న రాజ్యం రావాలి



కామారెడ్డి టౌన్: రాష్ట్రంలో వైఎస్ షర్మిల నాయకత్వంలో రాజన్న రాజ్యం రావాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు, కామారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి నీలం రమేష్ కోరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన సమక్షంలో పలువురు పార్టీ చేరారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు.

నాసిరకంగా పనులు

ఎల్లారెడ్డి: పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మాణ పనులు నాసిరకంగా ఉన్నాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. సోమవారం వారు పనులను పరిశీలించి సిమెంట్ తక్కువ వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ ప్రశాంత్‌గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, రాజేష్, విద్యాసాగర్ ఉన్నారు.

అలరించిన నృత్యోత్సవం



కామారెడ్డి అర్బన్: ఆంధ్రప్రదేశ్‌లోని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో కామారెడ్డి సనాతన సాంస్కృతిక సంస్థ నిర్వాహకుడు మాలోత్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో నృత్యోత్సవం నిర్వహించారు. ఆలయ అధికారులు కళాకారులను సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక



రాజంపేట: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ ఉన్నత పాఠశాల స్పోర్ట్స్ అకాడమీ కొరకు నిర్వహించిన పరీక్షలో ఆరేపల్లి పాఠశాలకు చెందిన సౌందర్య, ఆకాశ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయత బాలాజి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న క్రీడల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసీ చైర్మన్ బిగ్యా నాయక్, వార్డు మెంబర్ రవీందర్ నాయక్, దల్యానాయక్, వీవీలు రేణుక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ

దోమకొండ: మండలంలోని అంబారిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.88 లక్షలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ ఏండీ సలీం, ఏఎంసీ చైర్మన్ పల్లె మల్లేశం, ఎంపీటీసీ సభ్యులు ఫిరంగి రాజేశ్వర్, హెచ్ఎం అనంతరావ్, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీవో తిరుపతిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

8న చర్చాగోష్టి

కామారెడ్డి టౌన్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 8న స్థానిక సాందీపని డిగ్రీ కళాశాలలో ఉదయం 10.30 గంటలకు చర్చాగోష్టి నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యురాలు సుమిత్రాఆనంద్ హాజరవుతారని జిల్లా మహిళా విభాగం ప్రతినిధులు నళినీదేవి, మీనాభూషణ్‌లు తెలిపారు.

కౌలుకు ఆలయ భూముల వేలం

మద్నూర్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ ఆలయానికి చెందిన వ్యవసాయ భూములను సోమవారం ఆలయ ఆవరణలో కౌలు వేలం వేశారు. కౌలు ఏడాదికి మాత్రమే వర్తిస్తుందన్నారు.

సైక్లింగ్‌తో బహుళ ప్రయోజనాలు

బాన్సువాడ రూరల్: సైక్లింగ్‌తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, దాన్ని జీవితంలో ఓ భాగం చేసుకోవాలని కోనాపూర్ సర్పంచ్ వెంకటరమణా రావు అన్నారు. సోమవారం కోనాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా హెల్త్ సూపర్‌వైజర్ భాగ్య సైక్లింగ్ ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఈశ్వర్‌గౌడ్, హెచ్ఎం చారి, అధ్యాపకులు సౌజన్య, శైలజ, పుష్పలత, ఏఎన్‌యం శోభ, అంజయ్య, ఆరోగ్య సిబ్బంది పల్లవి, సత్యవ్వ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.